"రా అరవిందా, వచ్చి ఇలా కూర్చో. టెన్షన్ పడవలసింది ఏమీలేదు" అన్నాడు భాస్కర్.

తలెత్తి చూసింది అరవింద.

'అబ్బో ఎంత పెద్ద కళ్లో' అన్నాడతను నవ్వుతూ.

మళ్ళీ తలెత్తి చూడబోయి తలదించేసుకొంది, సిగ్గు పిలవని పేరంటంలా వచ్చేసరికి. చేతిలోని పాలగ్లాసు మోయలేనంత బరువుగా అన్పిస్తోంది. తల పైకి లేవనంటూ మారాం చేస్తోంది. ఎద బరువులకి చిక్కిన నడుము నిలువలేనంటోంది. ఆమె అవస్థ గమనించినట్లుగా అతనే ఆమెను పొదివి పట్టుకొని మంచం దగ్గరకు తీసుకువచ్చాడు.

"రిలాక్స్‌గా కూర్చో" అన్నాడతను కూర్చుంటూ.

మెల్లగా మంచం అంచుపై కూర్చుంది.

"అరవిందా, నీకు తెలుసుగా... నేనో అనాధని. అందుకే ఎక్కువమంది పరివారం ఉన్న అమ్మాయిని చూడమని మారేజ్ బ్యూరోవారికి చెబితే నన్ను పిచ్చాణ్ణి చూసినట్లు చూశారు.



# ప్రతి రాత్రి వసంత రాత్రి

ఏకైక సంతానంగాఉన్న అమ్మాయి కావాలని కోరుకొంటున్నారిప్పుడందరూ. మీరందుకు విరుద్ధంగా అడుగుతున్నారు? అనేశారు కూడా. నాకో వదిన, బావ, మరదలు ఉన్నారంటే ఎంత తృప్తిగా ఉందో తెలుసా? అందరూ నా చుట్టూ చేరి మాట్లాడుతూంటే ఎన్నో ఏళ్ల నా కల ఫలించినట్లైంది. మీ అక్క పిల్లలు ఎంతో చనువుగా బాబాయ్, బాబాయ్ అంటూ ఒళ్లోచేరి, కబుర్లు చెబుతూంటే టైమే తెలీలేదు..." అంటూ అరవింద వింటోందా లేదా అన్నట్లు ఆగాడు.

శ్రద్ధగా వింటున్న అరవింద "ఇలాంటివాళ్ళూ ఉంటారా? అన్నట్లు అతడివైపు చూసింది. చాలా అమాయకంగా అన్పించాడు తప్ప అందంగా అన్పించలేదు. "పెళ్ళిచూపుల్లో మొదటగా ఆకట్టుకొన్నవి ఇదిగో నల్లటి నీ ఈ పెద్ద కళ్లే అంటూ ఆమె కళ్లమీద సుతారంగా ముద్దుపెట్టుకొంటూ ఆమె చేతుల్ని తన చేతుల్లోకి తీసుకొన్నాడు. తన పచ్చటి చేతుల్ని పట్టుకొన్న ఆ చేతులు నల్లగా ఉన్నా, తెలీని ఆత్మీయతను పంచాయి.

"అరవిందా! మనం ఈ మూడురోజులూ బోలెడు కబుర్లు చెప్పుకోవాలి. ఒకరి గురించి మరొకరు తెలుసుకోవాలి. ఆ తర్వాతే మిగిలినవన్నీ" అన్నాడు 'మిగిలినవన్నీ' అన్న పదాన్ని కాస్త కొంటెగా.

"అమ్మో! అమాయకుడేంకాదు. గడుసే..." అనుకుంది అరవింద.

"నాకు ఫ్రెండ్సంటే ప్రాణం. మేమైదుగురం ప్రాణస్నేహితులం - రాజు, రవి, వనజ, పద్మ. పద్మ నేనంటే ఆసక్తి కనబరిచేది. తన కజన్ ద్వారా పెళ్లి ప్రపోజల్ తెచ్చింది కానీ నేనామెనా దృష్టితో చూడకపోవటం వల్ల కాదనవలసి వచ్చింది. ఇక వనజని నేనిష్టపడ్డాను. కానీ వాళ్లింట్లో వాళ్లు నేనో అనాధనని, ఆస్తిలేదనీ కాదన్నారు. దాంతో మా షికార్లకి స్వస్తిచెప్పాం. నేనిదంతా ఎందుకు చెబుతున్నానంటే కాపురానికి పునాది నమ్మకం. ఒకరి మధ్య ఒకరికి రహస్యాలు లేకుంటేనే ఆ కాపురం సజావుగా సాగుతుంది. ఇతరులు జోక్యం చేసుకొనే పరిస్థితులు రావు. మన మధ్య ఎలాంటి అరమరికలూ లేని మంచికాపురం ఉండాలన్నది నా ఆకాంక్ష... అంతే" అన్నాడు భాస్కర్.

ఒక్క క్షణం ఆలోచించింది అరవింద. తన కంటూ ఎలాంటి లవ్ ఎఫైర్స్ లేవు. కానీ మనసులో ఎవరన్నా ఉన్నారా అంటే లీలగా అస్పష్టంగా ఓ రూపు కదలాడుతుంది. ఓ విధంగా తనది వన్‌సైడ్ లవ్. అది ప్రేమ అనేకన్నా ఆకర్షణ అంటే సబబుగా ఉంటుంది. ఇదేం పెద్ద విషయమని చెప్పాలి? కానీ ఇతగాడేమో మనసువిప్పి మాట్లాడుకొందామంటున్నాడు... చెబితేనే నయమేమో అనుకొంది.

వాలి హిరణ్మయీదేవి

"ఏంటీ? ఏమీ మాట్లాడటం లేదు. మాటలు రావా? లేక పెళ్లంటే ఇష్టం లేదా? మాట్లాడటం ఇష్టంలేదా?" బుజ్జగింపుగా అడిగాడు.

"అబ్బే అలా కాదు. అసలేం చెప్పాలో... ఎలా చెప్పాలో... అసలిది చెప్పదగ్గ విషయమో కాదో అని. పెళ్లంటారా? ఇప్పుడే వద్దని, ఇంకా చదువుకోవాలని, కొంతకాలం జాబ్ చేసాక పెళ్లి చేసుకోవాలనీ అనుకొంటే సడెన్‌గా చాలా తొందరగా పెళ్లి జరిపించారు – మధ్యతరగతి అమ్మాయిల మాట ఇంట్లో చెల్లదుగా..." అంది అరవింద కొంచెం కినుకగా, తన కలల రాకుమారుడొచ్చేదాకా ఆగనివ్వలేదే అన్నట్లుగా.

వంగి మంచం కింద చూసాడు భాస్కర్.

"ఏంటి వెదుకుతున్నారు" అంది అరవింద.

"ఇప్పటికి కొన్ని ముత్యాలు దొర్లాయి కదా... వెదుకుదామని" అన్నాడతను నవ్వుతూ.

## AVM లిటిల్ స్టోరీస్



వ్యవసాయ మంత్రిగారు వస్తున్నారనేసరికి రైతులంతా సభకు గంటముందుగానే వచ్చిచేరారు.

మంత్రిగారు వచ్చారు. ప్రసంగం మొదలైంది.

"రైతు సోదర సోదరీమణులారా! మీ సమస్యలన్నీ నాకు తెలుసు. నేను వందెకరాల ఆసామీని! నాకు పూర్వజన్మలో వెయ్యి ఎకరాలు వున్నవంట. అది వేరే సంగతి!!

రైతుల్లో గగ్గోలు మొదలైంది. "అవన్నీ మాకెందుకూ... మాకు ఎరువులు కావాలి" అందరూ ముక్తకంఠంతో అరిచారు.

"ఆ విషయానికే వస్తున్నా. మీ సమస్యలు మావి. మీ పొలాలు మావి. మీ కష్టాలు గట్టెక్కే మార్గం సమకూర్చుకునే వచ్చా. మీకు ఎరువులతో పనేలేకుండా చేస్తా!"

"ఏంటో అదీ!" గుంపులోంచి రైతుల వెటకారాలు...

"ప్రతి సంవత్సరం మీరు ఎరువుల కోసం, వర్షాల కోసం కష్టాలు పడక్కర్లేదు. క్యూలు కట్టి ప్రాణాలు పోగొట్టుకోనక్కర్లేదు. అందరూ సుఖంగా జీవించేలా చేస్తా".

"త్వరగా చెప్పండి మరీ, ఆ సుఖాలేంటో?"

"మీ గ్రామం, ఆ తర్వాత గ్రామం, ఇలా పక్కపక్కనే ఉన్న ఆ పది గ్రామాలూ, ఆ రైతుల చేతిలో ఉన్న పొలాలూ, వారి ప్రక్కనే ఉన్న ప్రభుత్వ బంజరు భూములూ అన్నీ కలిపి, ఓ పెద్ద పరిశ్రమకు శాశ్వతంగా లీజుకిచ్చాం. మీరంతా ఆ ఫ్యాక్టరీలో పనిచేసుకుంటూ, నోట్లోవేలూ, కాలుమీద కాలూ వేసుకుని సుఖంగా ఉండండి!"

పురుగుమందులు కొంటానికి డబ్బులు లేవుగానీ, వుంటే... అక్కడికక్కడే ఆత్మహత్య చేసుకునేవారు రైతులు!!

ఛామన ఛాయతో ఉన్నా నవ్వితే చాలా కళగా అందంగా ఉన్నాడితడు అనుకొందీసారి.

"అరవిందా! వివాహే విద్యనాశాయ అన్న పదాన్ని మనం వమ్ముచేద్దాం. నీకెంతవరకూ చదువుకోవాలని ఉంటే అంతవరకూ చదువుకో. నేను చదివిస్తా. ఈ రోజుల్లో ఎన్నెన్నో రకాల చదువులున్నాయ్. నీ ఇష్టం" అన్నాడు. ఆ మాటతో అరవింద ముఖకమలం విరిసి మరింత అందాన్ని సంతరించుకొంది. తన మనసులోని కలల రాకుమారుడు ఇప్పుడు ఎక్కడ ఎలా ఉన్నాడో గానీ తన ఇష్టాల్ని మన్నించే మగడు దొరికాక అతనితో అందాన్ని కంపేర్ చేసుకోవడమంత బుద్ధి తక్కువ మరొకటి లేదు" అనుకొంది.

"ఏంటి ఆలోచనలో పడ్డావ్? నువ్వేం చెప్పాలనుకొంటున్నావో నిస్సంకోచంగా చెప్పెయ్" అన్నాడు భాస్కర్.

ఆ మాటలతో తనకే స్పష్టంగా తెలీని తన మనసుని అతడి ముందుంచింది.

*  *  *

"పాపా! హారిక లేదా?"

ఆ ప్రశ్నతో ఫిజిక్స్‌తో కుస్తీ పడుతున్న అరవింద తలెత్తి చూసింది. విమల్ సూటింగ్ యాడ్‌లోని 'మోడల్' అక్కడ నిలబడ్డాడా? అన్పించేలా ఓ ముప్ఫై ఏళ్ళ యువకుడు కన్పించాడు. పచ్చటి పసిమిఛాయతో ఎత్తుకు తగ్గ లావుతో చాలా మాన్లీగా, హుందాగా ఉన్నాడతను. అతని నుదుటి మీద పడుతున్న ఉంగరాల జుట్టు అతని అందాన్ని మరింత పెంచుతోంది. ముఖ్యంగా అతడి కళ్లు - చెప్పలేని ఆకర్షణతో- కొంటెదనాన్ని కలబోసుకొని, చూపరుల మనసుని పట్టిలాగేసేలా ఉన్నాయి.

"ఏయ్ పాపా? ఏ లోకంలో ఉన్నావ్? మాటలు విన్పించవా ఏంటి?" అడిగాడతను. దాంతో ఎక్కడలేని ఉక్రోషం ముంచుకొచ్చింది అరవిందకు.

"నాకేం చెవుడులేదు. అయినా నా పేరేం పాప కాదు అరవింద. టెన్త్ చదువుతున్నాను తెలుసా?" అంది కోపంగా.

"అబ్బో చాలా పెద్ద చదువేనే? అన్నట్లు మీ మేడమ్ ఏరి పాపా? సారీ! బుల్లిమేడమ్ గారూ" అన్నాడతను అల్లరిగా.

కోపంగా తలెత్తి అతడి వంక చూసి, ఆ కళ్లలోని ఆకర్షణకి తట్టుకోలేనట్లుగా తలదించేసి "స్నానానికి వెళ్లారు" అంది చిన్నగా.

"ఓ ఐసీ... మొత్తానికి ఇంట్లోనే ఉందిగా" అంటూ హాలులోంచి బెడ్‌రూమ్‌లోకి వెళ్లాడు. ఆ చొరవకు విస్తుబోయింది అరవింద.

"అరె! ఎవరు మీరు? అలా వెడుతున్నారు?" అని మాత్రం గట్టిగా అంది. ఐదు నిమిషాల పాటూ ఏ అలికిడీ లేకపోవడంతో అతడేం చేస్తున్నాడు? మేడం కోప్పడతారేమో అలా పంపినందుకు అన్న ఆలోచన వచ్చి తనూ లోపలికి వెళ్లింది అరవింద.

లోపలి దృశ్యం చూస్తూనే సర్పద్రష్టలా ఆగిపోయింది. స్నానంచేసి టర్కీటవల్ చుట్టుకొని ఉన్న హారికనతడు వాటేసుకొని, ఆమె భుజాల మీది నీటిబిందువులని తన పెదవులతో అద్దుతున్నాడు. అందుకు పరవశించిన గుర్తుగా హారిక చేతులతనిని గట్టిగా బంధించి ఉన్నాయి. ఆమె కళ్లు అరమూతలుగా ఉన్నాయి. తన రాకను కూడా గమనించనంత పరవశంలో ఉన్నారిద్దరూ. "మేడ్ ఫర్ ఈచ్ అదర్"లా ఉన్నరిద్దరూ. హారిక ముఖం చిత్రమయిన కాంతితో మెరిసిపోతోంది.

"మోహన్... ఒక్క పది నిమిషాలు బుద్ధిగా కూర్చో. అరూకి కొన్ని సమ్స్ చెప్పాలి" అందామె. ఆ గొంతులో ఒక విధమయిన హస్కీనెస్... మునుపెన్నడూ అరవింద విననిది.

"పాపం ఆ పిల్ల మెదడేం తింటావ్‌గానీ... పంపించెయ్యరాదూ" అన్నాడామె చెక్కిలి నొక్కుతూ.

"ఉష్... మోహన్! తనకి ఎగ్జామ్స్ దగ్గరపడుతున్నాయ్. లేడికి లేచిందే పరుగని... అబ్బ! ఒక్క పదినిమిషాలాగు" అన్నది తన నడుముని చుట్టేసిన అతడి చేతుల్ని వదిలించుకొంటూ.

* * *

ఆమె పక్కనే సోఫాలో కూర్చున్నాడతను. ఎదుటే సోఫాలో కూర్చున్న అరవిందకు అతడు చేస్తున్న చేష్టలు స్పష్టంగా కన్పిస్తూంటే హారిక చెప్పేది బుర్రకెక్కడం మానేసింది.

"ఏయ్ అరూ! అర్థమవుతోందా? ఇప్పుడు స్టెప్ బై స్టెప్‌గా వేసి చెయ్ ఆన్సర్ వస్తుంది" అంటున్న హారిక మాటలతో కళ్లు పుస్తకం మీదికి మళ్లించింది. కానీ కోతిమనసు మాట వినటం లేదు... మళ్లీ ఆమె కళ్లు అతడి వైపు కదిలాయి.

హారిక మాగజైన్ తిరగేస్తూంటే, అతడామెకు దగ్గరగా జరిగి ఆమె చెవికమ్మను తన మునిపంట నొక్కుతున్నాడు. అదంతా చూస్తున్న అరవిందకు ఒంట్లోంచి ఆవిర్లు రాసాగాయి. "ష్" అంటూ అతడిని తోస్తూ మాగజైన్ చదువుతున్న హారికను చూస్తే ఒడిలోని పిల్లాడు చేసే చేష్టలను పట్టించుకోకుండా పనిలో లీనమైపోయే తల్లిలా అన్పించింది.

"ఏంటి అరూ! ఇంకా కాలేదూ? ఏం అలా ఉన్నావ్ తలనొప్పా" అడిగింది హారిక.

ఉలిక్కిపడుతూ "ఊ- అవును" అంది అరవింద.


"అయితే ఇక్కడెందుకు? ఇంటికి వెళ్లిపోక?" అన్నాడు మోహన్.

ఆ మాట వినగానే ఎక్కడ్లేని కోపం వచ్చింది అరవిందకు. టక్కున లేచి బయటకొచ్చేసింది. ఆమె గడప దాటీదాటగానే తలుపులు మూసేసాడు మోహన్.

ఇంటికి వెళ్లిందన్న మాటేగానీ, తలుపులు మూసుకొని వాళ్లిద్దరూ ఏం చేస్తున్నారోనన్న ఊహలతోనే గడిపింది అరవింద.

ఆ తర్వాత్తర్వాత మోహన్ రాకపోకలు ఎక్కువయ్యాయి. అప్పుడప్పుడూ వారిద్దరితో కలిసి అరవింద కూడా షికార్లకి, సినిమాలకీ వెళ్లేది. 'వద్దు వద్దు' అనుకొంటూనే వాళ్లిద్దరినీ అబ్జర్వ్ చేయడం, రాత్రంతా ఆ తలపులతో సతమతమవడం - నిద్రకు దూరం కావడం అరవిందకు మామూలయ్యాయి. ఎప్పుడూ హారిక మేడంతోనే మాట్లాడతాడేంటో - తనతోనూ అలా ఉండొచ్చుగా అనికూడా అన్పించేది.

ఆ తర్వాత వాళ్లిద్దరి మధ్యా ఏం గొడవలొచ్చాయో గానీ హారిక మోహన్ వచ్చేవేళకు మొహం తప్పించడం మొదలెట్టింది. రవీంద్ర అనే వ్యక్తితో పరిచయం పెంచుకోసాగింది హారిక. అదెంతో తప్పుగా తోచింది ఆ వయసులోనే అరవిందకు. "ఇంత అందగాడైన మోహన్‌ని వదిలి అంత సామాన్యంగా ఉన్న రవీంద్రతో తిరుగుతోందేంటో" అనుకొనేది. తర్వాత అతనొస్తే 'రవీంద్ర వెడ్స్ హారిక' అన్న కార్డ్‌ని అందజేసింది. అరవింద ముందే మోహన్ మొహం మాడ్చుకొని వెళ్లిపోతూంటే తన గుండెల్లో దాచుకొని ఓదార్చాలనిపించింది అరవిందకు.




ఆ తర్వాత మోహన్ మళ్లీ కన్పించలేదు. ఏ సినిమాకో షికారుకో బైటకేదన్నా పని మీద వెళ్లినపుడు ఎక్కడన్నా మోహన్ కనిపిస్తాడే మోనని అరవింద కళ్లు ఆశగా వెదికేవి. హారిక పెళ్లికాగానే ఊరొదిలి వెళ్లిపోయింది. అతడి అందం, చిలిపితనపు పనులు ఆమె మదిలో చాలాకాలం మెదిలినా, ఆ తరువాత కాలేజీలో చేరడం, చదువులో పడటం, కొత్త స్నేహితులు ఏర్పడడంతో అప్పుడప్పుడూ మాత్రం లీలగా గుర్తుకొచ్చేలా అయిపోయాయి. హారిక అడ్రస్ కోసం ప్రయత్నించింది కానీ దొరకలేదు.

అంతా చెప్పేసాక మనసు తేలిక పడింది గానీ భాస్కర్ ఏమంటాడోనన్నట్టు భయంగా అతడివైపు చూసింది.

నవ్వుతూ ఆమె భుజం తట్టాడు భాస్కర్.

"అదంతా తెలిసీ తెలీనితనం. ఇలాంటి ఆకర్షణలు చాలా సహజం ఆ వయసులో. కాబట్టి నువ్వేం గిల్టీగా ఫీలవ్వక్కర్లేదు" అన్నాడు భాస్కర్.

దాంతో అరవిందకు అతని మీద ఎక్కడ్లేని గౌరవం కల్గింది.

"అరూ! పెళ్లిళ్లు స్వర్గంలో నిర్ణయించబడతాయి. మన పెళ్లీ అంతే. దాన్ని కడదాకా ఏ కలతలూ లేకుండా, రానీయకుండా నిభాయించడంలోనే మనం జాగ్రత్త పడాలి. ఒకరికి కోపం వచ్చినపుడు మరొకరు కాస్త తగ్గుతూ ఉండాలి. ఈ ఒక్కపనీ చేస్తే చాలు... మన కాపురం ఎవరికంటా పడదు" అన్నాడు భాస్కర్.

"ఇతడన్నీ చాలా తెలివిగా ఆలోచించి మాట్లాడుతాడే" అనుకొంది అరవింద.

"నిద్రొస్తున్నట్టుంది... హాయిగా పడుకో" అంటూ దుప్పటి కప్పి తనూ నిద్రలోకి జారుకొన్నాడు భాస్కర్.

"రేపు తన ఫ్రెండ్సంతా గదిలో ఏం చేసారూ" అంటే ఏం చెప్పాలా అని ఆలోచిస్తూ నిద్రలోకి జారుకొంది అరవింద.

మర్నాడూ అంతే ఫ్రెండ్‌లా కబుర్లు చెప్పా

డు. "ముందు మన మధ్య ఇంటిమసీ పెరగాలి. ఇద్దరి మధ్యా సంపూర్ణమైన అవగాహనతో జరిగే కలయికే అసలైన కలయిక" అని అతడంటుంటే నిజమేసుమా అన్పించిందామెకి. ఆ తర్వాత అది నిజం చేస్తూ ఎన్నో రోజులు దొర్లిపోయాయ్.


"అమ్మా, బాబుగారులేరా?" అంటూ వచ్చింది పనిమనిషి రత్నం.

"బ్యాంక్‌కి వెళ్లారు. దేనికి?" అడిగింది అరవింద.

"మా ఆయన లోన్ విషయం ఇవాళ తేలుస్తామని చెప్పారు. బాబుగారు చెబితే పనయిపోయినట్లే అనుకోండి. ఆ ఎదురింటాయన ఇంట్లో ఏడేళ్లుగా పనిచేస్తున్నా. మా ఆయనకి రిక్షా కొనుక్కునేందుకు లోన్ ఇప్పించమంటే విన్పించుకోనేలేదు. బాబుగారే మాకు లోన్ ఇప్పించారు. అది మొత్తం తీరిపోయింది. ఇప్పుడు జాగా కొనుక్కోడానికి లోన్ ఇప్పిస్తానన్నారు. ఆ అయ్య చలువ వల్లే ఈనాడు ఇంత తినగల్గుతున్నాం" అంది రత్నం కళ్లుమెరుస్తూండగా.

ఆమె నోట అన్ని పొగడ్తలు వింటూంటే ఎంతో గర్వంగా అన్పించింది అరవిందకు.

తను చదువుకొంటాసంటే "సరే ఈ మూడ్నెల్లు కష్టపడితే నీ చేతికి డిగ్రీ వస్తుంది. అంత వరకూ నా కోర్కెలకు కళ్లెం వేసుకొంటాలే" అనడమే కాదు... ఆచరణలోనూ పెట్టాడు.



హైదరాబాద్ నగర కేంద్ర గ్రంధాలయంలో అరసం, మానస ఆర్ట్ థియేటర్స్ సంస్థలు నిర్వహించిన సభలో డా॥ ఎస్వీ రచించిన 'తెలంగాణా విమోచనోద్యమం – సాహిత్యం' గ్రంధాన్ని ఆవిష్కరిస్తున్న పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకరరెడ్డి.

చిత్రంలో డా॥ రావి ప్రేమలత, మానస రఘుశ్రీ, జి. కిషన్‌రావు, డా॥ ఎస్వీ, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, రాపోలు, కందిమళ్ల ఉన్నారు.

నెలరోజులుగా అతనితో ఉంటున్నా ఎన్నో ఏళ్లుగా అతనితో జీవితం పంచుకొన్నట్లుగా ఉంది. అన్నిపనుల్లో సాయం చేస్తూ తను టైమ్‌కి కాలేజ్‌కి వెళ్లేలా చేస్తాడు.

"ఏంటి నీకు పెళ్లయిందా? మీవారే చదివిస్తున్నారా? నిజంగా గ్రేట్" అంటూ కాలేజీలో ఫ్రెండ్స్ అంటూంటే భాస్కర్ గొప్పదనం మరింత అర్థమవుతూంటుంది. అదొక్కటేనా... ఒక అనాధని చేరదీసి నోరారా పిన్నీ అని పిలుస్తూ ఇంట్లో ఆమెకి స్థానమిచ్చాడు. ఆమె అయితే అరవిందని స్వంత కూతుర్లాగే చూస్తుంది. "పిల్లల్ని దత్తత చేసుకున్నట్లు భాస్కర్‌బాబు నన్ను దత్తత తీసుకొన్న తండ్రి" అంటూ చెబుతూంటుంది శ్యామలమ్మ. ఓ సారి బస్ దిగబోతూండగా కాలు బెణికింది అరవిందకు. ఆమె కాలికి మసాజ్ చేసి, మర్నాటికల్లా ఆమె నడిచేటట్లు చేసాడు.

"కష్టసుఖాల్లో పాలు పంచుకొనే మొగుడు దొరికాడు... మా పెళ్లై పదేళ్లైంది. ఎప్పుడన్నా నాకొంట్లో బాగోకపోతే... అదేంటలా ఉన్నావనైనా అడగడు మా ఆయన" అంది పక్కింటావిడ.

ఒక్కొక్కరి ద్వారా భాస్కర్ గొప్పదనం, మంచితనం వటుడింతై అంతై అన్నట్లు తెలుస్తూ ఉంటే... అతడిమీద ప్రేమ మాత్రమే కాక గౌరవమూ పెరగసాగాయ్.

ఓసారి షెల్ఫ్ సర్దుతూంటే అతను తన మరణానంతరం కళ్లను దానం చేయడానికి సంసిద్ధతను తెల్పే పత్రాలను చూసినపుడు అబ్బురంగా అన్పించింది అరవిందకు. అతను ప్రతి ఆరు నెలలకూ రక్తం డొనేట్ చేస్తాడని తెలిసినపుడు అతన్లోని మానవతకు జోహార్లు అర్పించింది మనసులోనే. అందుకే అతడితో శారీరకంగా కలిసేందుకు తహతహలాడసాగింది. కానీ పరీక్షలయిపోయేంతవరకూ అలాంటివేమీ వద్దని అతడన్న మాటలు గుర్తొచ్చి కంట్రోల్ చేసుకొనేది. అదంతా గమనిస్తున్న శ్యామలమ్మ "ఇవాళ మంచిరోజు. ఇద్దరూ కలిసి గుడికి వెళ్లండి" అంటూ పంపించింది.

వాళ్లు వెళ్లివచ్చేసరికి పైన డాబా మీద పక్కలు ఏర్పాటుచేసింది. భోజనాలయ్యాక అతడు తన గదిలోకి వెళ్లబోతూంటే "పైన వెన్నెల బావుంది ఈ రాత్రికక్కడ పడుకోండి" అనగానే అరవింద బుగ్గల్లో రోజాలు పూసాయి. ఉత్సాహంగా తయారవుతున్న అరవిందను చూస్తే భాస్కర్‌కి ఆనందం కల్గింది.

నిండు చందమామ వెదజల్లుతోన్న వెన్నెల వర్షంలో తడిసిన అతని మనసులో కాంక్ష కడలి తరంగంలా ఎగిసి పడుతూంటే తెల్లటి చీరతో-తలలో సంపెంగ ఘుమఘుమలతో అడుగుపెట్టింది అరవింద.

ఆమెను తన కౌగిలిలో బంధించాడు భాస్కర్ ఆపుకోలేని తమకంతో. "దేవిగారికింత తొందరెందుకో..." అంటూ.

"అబ్బో అయ్యగారికేమీ తొందరలేనట్లు..." అంది అరవింద అతని చేతుల్లో మైనపు ముద్దగా మారిపోతూ. మెరుపూ - మేఘపు కలయికలా ఆ వెన్నెల్లో వారిద్దరూ ఒకటయ్యారు.

ముత్యాల్లా మెరుస్తున్న ఆమె నుదుటిమీది స్వేద బిందువుల్ని తన పెదవులతో హత్తుతూ "ఎలా ఉంది? ఆర్యూ సాటిస్‌ఫైడ్?" అనడుగుతూంటే శృంగారంలోనూ తనకిస్తున్న ప్రాధాన్యతకి మురిసిపోతూ ముసిముసిగా నవ్వింది - ఇష్టంగా అతడిని హత్తుకొంటూ.

కాలం ఉరుకులు పరుగులతో సాగిపోతూ, భాస్కర్ - అరవిందలను ఇద్దరు పిల్లలకు తల్లి దండ్రులుగా మార్చింది. ప్రతినెలా కొంత సేవిం

గ్స్ చేసి, సెలవుల్లో పిల్లలతో ఎక్కడికైనా విహార యాత్ర చేసి రావటం ఆ దంపతుల అలవాటు. ఈసారీ అలాగే బయలుదేరారు బెంగుళూర్‌కి.

"అరూ! ట్రైన్ ఇక పదినిమిషాల్లో బయల్దేరు

## జాతీయస్థాయి అవార్డ్‌కై కవితలకు ఆహ్వానం

తెలుగు కవిత్వం అనేక ప్రాపంచిక పరిణామాలకు స్పందిస్తూనే ఉంది. అందులో గత ఇరవై ఏడు సంవత్సరాలుగా తెలుగు వచన కవితా రంగంలో విశిష్ట స్థానాన్ని పొంది, నిరంతర సాహిత్య పాఠశాలగా వెలుగొందుతూ రజతోత్సవాన్ని చేసుకున్న 'ఎక్స్‌రే' జాతీయ స్థాయి అవార్డ్‌కు కవితలను ఆహ్వానిస్తోంది. ప్రధాన అవార్డుకు ఎంపికైన కవితకు ఐదువేల రూపాయల నగదుతో పాటు జ్ఞాపిక, సత్కారం; మరో పది కవితలకు ఉత్తమ కవితా పురస్కారాలు ఇవ్వబడతాయి. చారిత్రక వికాసాన్ని క్రమ పద్ధతిలో పదిలపరిచే ఈ ప్రయత్నంలో కవులు పాల్గొని సహకరించగలరు. కవితా వస్తువు, పరిధి విషయాల్లో కవికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. సుదీర్ఘ కవితలు పరిశీలించబడవు. డిసెంబరు 25న విజయవాడలో జరిగే సభలో ఈ అవార్డ్‌లు బహూకరించబడతాయి. కవితలు పంపేవారు 'ఎక్స్‌రే' చందాదారులై ఉండాలి. చందాదారులు కానివారు సంవత్సర చందా రు. 75/- 'ఎక్స్‌రే' పేర యం.ఓ. చెయ్యాలి. పేరు, చిరునామా కవిత వ్రాసిన కాగితంపై కాకుండా హామీపత్రంపై మాత్రమే వ్రాయాలి. కవితలు అక్టోబరు 31 లోపుగా ఎక్స్‌రే, 28-15-2, కొల్లూరి టవర్స్, దాసువారి వీధి, అరండల్‌పేట, విజయవాడ - 520 002 చిరునామాకు పంపించాలి. వివరాలకు 98481 21763 నంబరులో సంప్రదించవచ్చు.

తుంది. ఏమైనా కావాలా?" అన్నాడు భాస్కర్.

"అన్నీ లిస్ట్ రాసుకొని మరీ సర్దారుకదా - ఇంకేమీ వద్దుగానీ హాయిగా కూర్చోండి" అంది ప్రేమగా అరవింద.

ప్రతి చిన్న విషయాన్నీ పట్టించుకొనే భర్తంటే ఏ ఇల్లాలికి ప్రేమ ఉండదు కనుక?

"నాన్నా! నేను నీదగ్గరే కూర్చుంటా" అన్నాడు అనిల్. "ఉహూ - నేనే కూర్చుంటా" అంటూ అతని ఒళ్లోకి దూకింది స్వాతి.

"చూశారా? వాళ్లిద్దరూ" అయ్యకూచీలే. నాకేంటట - హాయిగా దర్జాగా మాగజైన్ చదూకొంటా" అంది అరవింద ఉక్రోషంగా.

ఆ మాటలకు నవ్వేశాడు మనసారా భాస్కర్. "మీరు మంచి భర్తేకాదు... అంతకు మించి మంచి తండ్రి కూడా" అంటూ కితాబునిచ్చే భార్య మనసేంటో అతనికి తెలుసు.


"ప్రేమ పంచిన ప్రేమ దొరుకును - అరవిందా" అన్నాడామెని ఉడికిస్తూ.

ఇంతలో హడావుడిగా ఆ కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కారు ఓ యాభైఐదేళ్ళ వ్యక్తీ - అతని భార్యా. ఇద్దరూ స్థూలకాయులే అవడంచేత, కంగారుగా పరుగున ఎక్కడంవల్లా తెగ ఆయాస పడుతూ 'ఉష్' అంటూ కూలబడ్డారు.

"ఆఖరి నిమిషంవరకూ అరిచి చెబ్తుంటాను... అన్ని సర్దవే దేభ్యంమొహమా అని. నీ చెవికెక్కితేగా?" అన్నాడతను గట్టిగా.

అతనికేమీ తీసిపోనట్లు "ఏం క్లబ్‌కెళ్ళకుండా సర్దివుంచితే సరిపోయేదిగా?" అంది ఆమె గట్టిగా.

దాంతో అతనికి మరింత కోపం ముంచుకొచ్చింది. అక్కడ వేరే మనుషులున్నారన్న స్పృహ




కూడా లేకుండా ఇద్దరూ వాగ్బాణాలు వదులు కొంటూ ఉంటే విస్తుబోయారు అరవిందా, భాస్కర్‌లు. అనిల్, స్వాతిలైతే వాళ్లింట్లో ఎప్పుడూ అలాంటివి చూసి ఉండకపోవడంతో. భయపడి భాస్కర్‌ని కరుచుకుపోయారు. జుట్లు పట్టుకొనేంతగా దెబ్బలాడుకొంటున్న వారిని చూస్తున్న అరవిందకు లీలగా ఏదో గుర్తుకొచ్చి – మళ్లీ పరకాయించి చూసింది. చటుక్కున గుర్తుకొచ్చింది. అది కన్‌ఫర్మ్ చేసుకొనేందుకు...

"మీరు... మీ పేరు కృష్ణమోహనమూర్తే నా?" అనడిగింది.

"అవును. ఏం మీకెలా తెలుసు?" అడిగిందతని భార్య వెంటనే.

"అహ, నా చిన్నతనంలో మా ఎదురింటికో మాస్టారు వచ్చేవారు వారేనా?" అని... అంది. బానపొట్టతో, బట్టతలతో ఉన్న అతడిలో ఆనాటి మోహన్‌ని వెదుకుతూ.

"మా ఆయనో గోపాలకృష్ణుడులే... ప్రతీ ఊళ్లోనూ రాసలీలలు వెలగబెట్టారట. ఏం అక్కడా వెలగబెట్టాడా? ఇంతకీ ఏ ఊరు మీది?" అంది కరుగ్గా.

"అహ... ఈయన అతను కాదులెండి" అంటూ మరో మాటకు ఆస్కారం లేకుండా మాగజైన్‌లో తల దూర్చింది అరవింద 'కాలం ఎన్ని మార్పులు తెస్తుంది...?' అనుకొంటూ. బహుశా ఇతని లీలలు హారికకు ఎలాగో తెలిసే, అతన్ని కాదనుకొన్నది కాబోలు అనుకొంది. మనసులో ఏ మూలనో ఉన్న ఒక రూపం తొలిగిపోయిందాక్షణాన. దాంతో అంతర్లీనంగా భర్తపట్ల ఎక్కడో ఇంకా మిగిలిఉన్న కొద్దిపాటి అసంతృప్తీ సంపూర్తిగా మాయమయింది.

ఆ రాత్రి అరవింద మరింత ఉషారుతో భాస్కర్‌ని అలరించింది. అల్లుకుపోయిన తనువులతో, అది స్వర్గమో, మోహమో– ఆనందార్ణవమో గానీ ఆ వెల్లువలో తడిసి ముద్దయ్యారు.

ఇప్పుడు ప్రతిరాత్రీ ఒక వసంతరాత్రి వారిద్దరికీ. భేషజాలు, అరమరికలూ లేని ప్రతి జంటకూ అలాంటివి స్వంతమే మరి. ●